# బీఆర్ఎస్ పాలనలోనే తండాల అభివృద్ధి

- గిరిజనుల ఆత్మగౌరవం పెంచింది సీఎం కేసీఆరే
- తండాలు పంచాయతీలుగా మార్పు, బీటీ, సీసీ రోడ్లు ఏర్పాటు
- మరింత అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించండి
- తుర్కపల్లి మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం


జగ్యాతండాలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, నవంబర్ 16 : బీఆర్ఎస్ పాలనలోనే గిరిజన తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలోని బీల్యాతండా, బద్దుతండా, జగ్యాతండా, ధర్మారం, ధర్మారంపెద్దతండా, కర్షలగడ్డతండా, రామోజీతండా, గొల్లగూడెం, మర్రి కుంట తండా, దేవోజీతండా, గోగులగుట్టతండా, మోతీ రాంతండా, కొత్తబావి తండా, బాబ్లూనాయక్ తండా, కర్రెబావి తండా, రాములు తండా, పెద్దతండా, సూక్యతండా, చోక్లా తండా, కోక్యాతండా, జేతిరాంతండా, మామిడి కుంటతండ, సంగ్యాతండా లలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్‌గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 8 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి సీఎం కేసీఆర్ గిరిజనుల ఆత్మగౌరవం పెంచారన్నారు. గత పాలకులు తండాలను పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదని, తాగు నీటి కోసం బిందెలు పట్టుకొని కిలోమీటర్ల కొద్ది వ్యవసాయబావుల వద్దకు వెళ్లి తెచ్చుకునేవారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ గోదావరి జలాలు అందిస్తున్నట్లు తెలిపారు. తుర్కపల్లిలో గ్రీన్ ఇండర్‌స్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేశామన్నారు. ఇండర్‌స్ట్రీయల్ ఏర్పాటుకు 138 ఎకరాల స్థలం సేకరించామని, రైతులకు పరిహారం సైతం అందించి సేకరించిన భూమిని టీఎస్ఐఐసీకి అప్పగించినట్లు తెలిపారు. త్వరలోనే పరిశ్రమలు స్థాపించి ఈ ప్రాంత నిరుద్యోగ. యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. వ్యవసాయానికి 3గంటల కరెంట్ చాలు అని, రైతు బంధు తీసుకునే బిచ్చగాళ్లు అని రేవంత్‌రెడ్డి ఆహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తివేస్తామని చెబుతున్నాడని, ఇలాంటి వారు అవసరమా అని ప్రజలు ఆలోచించాలన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచిన గొంగిడి సునీత ఆలేరును అభివృద్ధిలో అగ్రభాగంలో నిలిపిందని, మరోసారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ధనవత్ బీకునాయక్, ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీనిఖిల్, అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, సత్యనారాయణ, ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్‌యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతీరాం, వెంకటేశ్, మాజీ ఎంపీపీలు బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, బొరెడ్డి రాంరెడ్డి, బంజార సేవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూక్యా రవీందర్, భాస్కర్‌నాయక్, రాజయ్య పాల్గొన్నారు.


ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు నమస్కరిస్తున్న వృద్ధుడు


యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్

## గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్

యాదగిరిగుట్ట, నవంబర్ 16 : పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో నేడు జరిగే ఆలేరు నియోజకవర్గ గౌడ ఆత్మీయ సమ్మేళాన్ని విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని గొంగిడి నిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల గౌడ సోదరులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రాజాపేట ఎంపీపీ గోపగాని బాలమణీ యాదగిరిగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవీవెంకటేశ్‌గౌడ్, మోటకొండూర్ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేశ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు ఆరె యాదగిరిగౌడ్, పుట్ట మల్లేశ్ గౌడ్, గనగాని శంకర్‌గౌడ్, పాండవుల లక్ష్మణ్, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్, పాండవుల భాస్కర్‌గౌడ్, కొనగాని వెంకటేశ్, గడ్డమీది హరీశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ సునీత గెలుపుతోనే మరింత అభివృద్ధి

- సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రాంప్రసాద్


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రాంప్రసాద్

ఆలేరు రూరల్, నవంబర్ 16 : ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపుతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బక్క రాంప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రాఘువాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. మరోసారి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శీలం రాంరెడ్డి, మద్దెల నరేశ్, కరికె మల్లేశ్ పాల్గొన్నారు.


యాదగిరిగుట్టలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఆత్మకూరు(ఎం)లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తెలు అంజని, హర్షిత

## జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

యాదగిరిగుట్ట, నవంబర్ 16 : ఆలేరు నిజయోజకర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. గురువారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధిని మ్యానిఫెస్టోలోని అంశాలను తెలియజేస్తూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.


బొమ్మలరామారం : హాజీపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఆలేరు రూరల్ : కొలనుపాకలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మోటకొండూర్ : వర్టూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాందాస్


రాజాపేట : కొత్తజాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళాధ్యక్షురాలు బాలలక్ష్మి సర్పంచ్ ధర్మేందర్‌సింగ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ పోయినది**
కొండోజు దుర్గాదేవి W/o.నర్సింహ్మా చారి, గాయత్రి నగర్, నల్లగొండ (Town & Dist) నివాసికి చెందిన నిడమనూరు (V & M) నల్లగొండ (Dist.)లో Sy.No.230లో 164, Sq Yard'sకు సంబంధించిన ఒరిజినల్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ (No.5884/2018) పోయినది దొరికినవారు సంప్ర|| 9494896558.
NLG-

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |